
JAYABHERIDAILY.COM
జాతీయ తెలుగు దినపత్రిక
ప్రభాత
# జయభేరి
ఎడిటర్ మోతె రఘు తిరుపతి రెడ్డి
మేడ్చల్ - మల్కాజిగిరి । బుధవారం 25-02-2026
Medchal - Malkajgiri । Wednesday 25-02-2026
ప్రజల పక్షాన అక్షర యజ్ఞం
Follow: jayabherinews
సంపుటి : 02 । సంచిక : 270
పేజీలు : 8 । వెల : 5
Vol. 02 । Issue 270 । Pages : 8 । ₹: 5

విలేకర్లు కావలెను
మీకు జర్నలిజంలో ఆసక్తి ఉందా?
సమస్యల్ని ప్రశ్నించేందుకు సరైన అస్త్రం కోసం ఎదురు చూస్తున్నారా?
మీకు అవకాశం కల్పించేందుకు మేము సిద్ధంగా ఉన్నాం..!
ప్రభుత్వానికి ప్రజలకి మధ్య వారధిగా ఉంటూ..
డిజిటల్ మీడియా రంగంలో సరికొత్త హంగులతో మీ అరచేతిలో...
"జయభేరి" తెలుగు దినపత్రిక.. నీకో చక్కని వేదికగా నిలుస్తుంది...
9391 544 889
call me
jayabheripaper@gmail.com


## సేవా తీర్థంలో తొలి కేబినెట్ మీటింగ్

- ప్రధాని మోదీ ఎమోషనల్ ట్వీట్




**జయభేరి, న్యూఢిల్లీ:**

కేంద్ర కేబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రధానమంత్రి కార్యాలయం ఇటీవల కొత్తగా సేవా తీర్థంకు మారిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఇక్కడ తొలిసారి మోదీ కేంద్ర మంత్రివర్గ సమావేశం నిర్వహించడం ప్రాధాన్యతను సంతరించుకుంది. హిందూ క్యాలెండర్ ప్రకారం ఈ రోజు చాలా ప్రత్యేకమైన రోజు కావడం, సేవా తీర్థంలో తొలి కేబినెట్ సమావేశం నిర్వహించడం చర్చనీయాంశంగా మారింది. ఈ సమావేశంలో సేవా సంకల్ప తీర్మానం ఆమోదించారు. ఇక కేరళ పేరును కేరళంగా మార్చుతూ చారిత్రాత్మక నిర్ణయానికి కేబినెట్ ఆమోదముద్ర వేసింది. ఇక శ్రీనగర్‌లోని ఇంటిగ్రేటెడ్ ఎయిర్‌పోర్ట్ టెర్మినల్ ప్రాజెక్టును కేబినెట్ ఆమోదించింది.




- ఫీజు రీఎంబర్స్మెంట్ మీద స్పందించకపోతే విద్యార్థి లోకం తిరగబడుతుంది
- రేవంత్ రెడ్డిది బండరాయి లాంటి ప్రభుత్వం
- మనిషి అనేటువంటి వాడికి తెలుస్తుంది ప్రాణం విలువ
- గాజులరామారంలో దగ్గర సర్వేనెంబర్ ఏడులో 300 ఎకరాల భూమిలో 40 గజాల్లో గుడిసెలు వేసుకుంటే వాటిని కూలగొట్టారు కానీ ల్యాండ్ మాఫియా చేతిలో ఉన్న భూమిని మాత్రం ముట్టలేదు
- ఈ రాష్ట్రం ఎటువైపు పోతుందో అర్థం చేసుకోవాలి
- తెలంగాణలో సామాన్య ప్రజలకు దిక్కు మొక్కు లేకుండా పోయింది

## కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఈటల

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 24 :**

ఫీజు రీఎంబర్స్మెంట్ రాలేదని విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకుంటున్నా రేవంత్ రెడ్డి సర్కార్కు చీమకుట్టినట్టు కూడా లేదని మల్కాజ్గిరి పార్లమెంటు సభ్యులు ఈటల రాజేందర్ విమ్మర్శించారు. సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో బీసీ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో జరిగిన అఖిలపక్ష విద్యార్థి సంఘాలు, మేధావులు, ఎస్సీ ఎస్టీ సంఘాల విస్తృతస్థాయి సమావేశానికి ఆయన హాజరై ప్రసంగించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై నిప్పులు చెరిగిన ఈటల. రేవంత్ రెడ్డిది బండరాయి లాంటి ప్రభుత్వం. మానవత్వం లేని ప్రభుత్వం. మనిషైతే ప్రాణం విలువ తెలుస్తుంది. భూములు అమ్మి డబ్బులు డిల్లీకి పంపిస్తున్నాడు. కేసీఆర్ లెక్కనే ఈ సీఎం చుట్టూ కూడా ల్యాండ్ మాఫియా తయారయ్యింది. పేరుకే ప్రజాస్వామ్యం తప్ప పవర్ అంతా సెంట్రలైజ్ అయిపోయింది. హైడ్రా భూమాఫియాకు కొమ్ము కాస్తుంది. చట్టం చట్టబండలై బాసుల ఆదేశాల మేరకే పనులు జరుగుతున్నాయి. దేనికైనా హద్దు పద్దు ఉంటుందన్నా రు.గతంలో మాలాంటి ఇందిరా పార్క్ దగ్గర ధర్నాలో మాట్లాడితే ఆ సమస్యకు పరిష్కారం దొరుకుతుందని ధర్నా చేసేవారు కొంత సంతోషపడేవారు. అసెంబ్లీ సమావేశాలు జరిగేటప్పుడు ఈ సమస్య పరిష్కరించండి అని వినతి పత్రాలు ఇచ్చేవారు. కానీ ఇప్పుడు ధర్నాలలో అఖిలపక్ష నాయకులు మాట్లాడినా, సభలో ప్రతిపక్ష నాయకులు సమస్యలు లేవనెత్తినా ప్రభుత్వానికి చీమకుట్టినట్టుగా లేదు అనడానికి సజీవ సాక్ష్యం ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు.

## పాతబస్తీ హిందువులకు రక్ష భాగ్యలక్ష్మి అమ్మవారు

- హిందూ సమాజానికి ఏ ఆపద వచ్చినా అడ్డుకోవడానికి మేం సిద్ధం
- బాన్సువాడలో ఎంఐఎం పార్టీ నేతలు హిందువులపై రాళ్ల దాడి చేసినా పట్టించుకోరా?
- పోలీసులారా మీరు వెంటనే అక్రమ అరెస్టలు ఆపండి..
- కేంద్ర మంత్రి బండి సంజయ్



**జయభేరి, హైదరాబాద్ :**

కరీంనగర్ పార్లమెంట్ పరిధిలోని కార్పొరేటర్లు, కౌన్సిలర్లతో కలిసి కేంద్ర మంత్రి బండి సంజయ్ మీడియా సమావేశం నిర్వహించారు. కేంద్రం మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఎన్ని కుట్రలు చేసినా కరీంనగర్ మహాశక్తి అమ్మవారి, భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీస్సులు ఉన్నాయి కాబట్టే తట్టుకుని కరీంనగర్ లో మేయర్ పీఠాన్ని కైవసం చేసుకున్నాం. మొక్కులు తీర్చుకునేందుకే భాగ్యలక్ష్మి ఆలయానికి వచ్చాం. బాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం చాలా పవర్ ఫుల్.. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే పంజాబ్ స్వర్ణ దేవాలయం తరహాలో భాగ్యలక్ష్మి ఆలయాన్ని


...మిగతాది 2 లో

## స్వర్ణదేవాలయం స్థాయిలో తిరుమల

- స్వర్ణ దేవాలయాన్ని నిర్వహిస్తున్న శిరోమణి గురుద్వారా ప్రబంధక్ కమిటీ తరహాలో టీటీడీకి పూర్తి స్వయం ప్రతిపత్తిని కల్పించే చట్టం

**జయభేరి, తిరుమల, ఫిబ్రవరి 25 :**

తిరుమల తిరుపతి దేవస్థానం పవిత్రతను కాపాడటంతో పాటు, పాలనలో రాజకీయ జోక్యాన్ని పూర్తిగా తొలగించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అడుగులు వేస్తోంది. అమృత్‌సర్‌లోని స్వర్ణ దేవాలయం తరహాలో తిరుమలకు కూడా ప్రత్యేక చట్టం తీసుకురావాలనే ఆలోచనను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నే



తృత్వంలోని ప్రభుత్వం పరిశీలిస్తోంది. గత ప్రభుత్వ హయాంలో తిరుమల లడ్డూ ప్రసాదం నాణ్యత, పాలకమండలి నియామకాలపై అనేక వివాదాలు

...మిగతాది 2 లో

## పరీక్షలను పకడిబందిగా నిర్వహించాలి

- సీఎస్ కె.రామ కృష్ణ రావు
- నేటి నుంచి మార్చి 18 వరకు ఇంటర్ థియరీ పరీక్షల నిర్వహణ
- పరీక్షా కేంద్రాలకు 5 నిమిషాలు ఆలస్యమైనా అనుమతి
- ప్రతి పరీక్షా కేంద్రం వద్ద పారా మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండాలి
- పరీక్షా సమయానుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలి




**జయభేరి, హైదరాబాద్ :**

10వ తరగతి, ఇంటర్ పరీక్షల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన సీఎస్.. ఇంటర్ పరీక్షలను రాష్ట్రంలో కట్టుదిట్టంగా నిర్వహించాలని సి.ఎస్.కె. రామకృష్ణారావు సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం సీఎస్ కె.రామ కృష్ణ రావు ఇంటర్, పదవ తరగతి పరీక్షల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎస్ కె.రామ కృష్ణ రావు మాట్లాడుతూ. నేటి నుంచి మార్చి 18 వరకు జరిగే ఇంటర్ పరీక్షల నిర్వహణకు కట్టు దిట్టమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు.




## సర్కార్ చేతికి మెట్రో

- మెట్రోకు రూ.13 వేల కోట్ల రుణాలను ట్రాన్స్‌ఫర్
- మరో రూ.2 వేల కోట్లను ఎల్ అండ్ టీకి చెల్లించడం

**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 24 :**

తాజాగా జరిగిన తెలంగాణ మంత్రివర్గ సమావేశంలో హైదరాబాద్ మెట్రో స్వాధీనంపై కీలక నిర్ణయం తీసుకున్నారు. ఎల్ అండ్ టీ కంపెనీ నుంచి హైదరాబాద్ మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని నిర్ణయించింది. ఇక ఈ స్వాధీన ప్రక్రియను పర్యవేక్షించేందుకు మంత్రి వర్గ ఉప సంఘాన్ని ఏర్పాటు చేసింది. రూ.2 వేల కోట్లను ఎల్ అండ్ టీకి చెల్లించడంతోపాటు.. మరో రూ.13 వేల కోట్ల రుణాలను ట్రాన్స్‌ఫర్ చేసుకునేందుకు ఇప్పటికే సూత్రప్రాయంగా అవగాహన చేసుకున్నాయి. ఇప్పటివరకు ఎల్ అండ్ టీ కంపెనీ నిర్వహిస్తున్న హైదరాబాద్ మెట్రోను పూర్తిగా స్వాధీనం చేసుకోవాలని తెలంగాణ కేబినెట్ నిర్ణయం తీసుకుంది. హైదరాబాద్ మెట్రో స్వాధీనంపై ఇప్పటికే తెలంగాణ సర్కార్ ప్రకటన విడుదల చేసింది. ఈ నేపథ్యంలోనే హైదరాబాద్ మెట్రోను ఎలా

...మిగతాది 2 లో

## రెండు బడ్జెట్లలో జర్నలిస్టులకు ఒక్క రూపాయి ఇవ్వలేదు

- హరీశ్ రావు



**జయభేరి, హైదరాబాద్, ఫిబ్రవరి 24 :**

మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత టి. హరీశ్ రావు తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు చేశారు. జర్నలిస్టుల సంక్షేమాన్ని ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని, వారిని చూస్తేనే విసుక్కుంటోందని ఆరోపించారు. ఇవాళ వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను

...మిగతాది 2 లో

# వైభవంగా ఎదుర్కోళ్ల మహోత్సవం

- **నేడు కనువిందుగా శ్రీ స్వామి వారి కళ్యాణ మహోత్సవం**
- **తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరపున తలంబ్రాలు, పట్టు వస్త్రాల సమర్పణ**

**జయభేరి, యాదగిరిగుట్ట, పిభ్రవరి 24 :**



శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన ముక్కోటి దేవతల సాక్షిగా మంగళవారం రాత్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి, శ్రీ అమ్మ వార్ల ఎదుర్కొలు మహోత్సవం అత్యంత వైభవంగా..సాంప్రదాయ బద్ధంగా కొనసాగింది. వేద మంత్రోచ్చారణలు, మంగళ వాయిద్యాలు, నృత్యాలు,కొలాటాలు, భక్తులు కొలాహం మధ్య అశ్వ వాహనంలో నూతన వధూవరులను వేదిక వద్దకు తీసుకు వచ్చారు. శ్రీ స్వామి వారు,శ్రీ అమ్మ వారు ఉత్సవమూర్తులను ఎదురెదురుగా కూర్చుండ బెట్టారు. కొంతమంది అర్చకులు పెళ్ళి కుమారుడు శ్రీ స్వామి వారి వైపు.. మరి కొంత మంది అర్చకులు శ్రీ అమ్మవారి వైపు వేరువేరు బృందాలుగా విడిపోయారు. పరస్పరం చలోక్తులు విసురుకుంటూ ఎదుర్కోలు ఉత్సవానికి వన్నె తీసుకువచ్చారు. పరస్పరం పూలదండలు మార్చుకున్న నూతన వధూవరులు లోకానికి అభయమిస్తూ దర్శన భాగ్యం కల్పించారు.

**జగన్మోహిని అలంకారం..**

క్షీరసాగరం మదనం సందర్భంగా ఉద్భవించిన అమృతం అసురులకు అందకుండా కాపాడేందుకు శ్రీ మహా విష్ణువు మోహిని అవతారాన్ని ఎత్తారు. స్త్రీలు ధరించే ఆభరణాలు, వస్త్రాలు,ముక్కు పుడక ధారణ వంటి వాటితో జగన్మోహిని అలంకారం భక్తులను మైమరపింపజేసింది.

ఈ పూజ వేడుకల్లో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు,భువనగిరి ఆర్డిఓ కృష్ణా రెడ్డి, యాదగిరిగుట్ట తహసీల్దార్ గణేష్ నాయక్,అనువంశిక ధర్మకర్తబి.నరసింహమూర్తి, ఆలయ ఈవో భవాని శంకర్, డీఈవో దోర్బల భాస్కర్ శర్మ,ఆలయ ప్రధానార్చకులు కాందూరి వెంకటాచార్యులు,సురేంద్ర చార్యులు, ఉప ప్రధానార్చకులు నర్సింహా మూర్తి, మాధవ చార్యులు, ఆలయ అధికారులు గజవెల్లి రఘు, రాజన్ బాబు, సిబ్బంది, యాదగిరిగుట్ట మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణిభరత్ గౌడ్ దంపతులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

**నేడు కళ్యాణ మహోత్సవం**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి కళ్యాణ మహోత్సవం బుధవారం రాత్రి 9:30 గంటలకు అత్యంత వైభవంగా జరుగనుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఈ సందర్భంగా శ్రీ స్వామి వారికి,అమ్మవారికి పట్టు వస్త్రాలు,ముత్యాల తలంబ్రాలు సమర్పించడం అనవాయితీ.

# యాదగిరీశుడికి టీటీడీ పట్టువస్త్రాలు

**జయభేరి, యాదగిరిగుట్ట :**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో భాగంగా కల్యాణోత్సవాన్ని పురస్కరించుకొని తిరుమల తిరుపతి దేవస్థానం తరపున పట్టు వస్త్రాలు సమర్పించారు. మంగళవారం యాదగిరిగుట్ట వచ్చిన టీటీడీ ఏఈవో మునిరత్నం ,అధికారులకు అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం శ్రీలక్ష్మీనరసింహస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన వారికి అర్చకులు వేదాశీర్వచనం చేశారు. ఈ సందర్భంగా టీటీడీ తరపున పట్టువస్త్రాలను యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్, ఆలయ అర్చకులకు టీటీడీ ఏఈవో మునిరత్నం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త బి.నర్సింహ్మమూర్తి,ఆలయ అధికారులు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




**సందర్భంగా శ్రీ నరసింహునికి పట్టు వస్త్రాలు సమర్పణ**

**షోలాపూర్ కు చెందిన భక్తులు ఛాట్ల వెంకటేష్-పుష్ప ఛాట్ల విశాల్..**

**భక్తిని చాటుకున్న వైఎస్సార్సీపీ నేత వడ్లోజు వెంకటేశ్**

**యాదగిరిగుట్ట బ్రహ్మోత్సవాల**



శ్రీ లక్ష్మీ నృసింహ స్వామి వార్షిక బ్రహ్మోత్సవ శోభతో కళ్యాణ మహోత్సవానికి సిద్ధమవుతున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనర సింహస్వామి వారికి, శ్రీ అమ్మ వార్లకు చాట్ల పైథాని సెంటర్ సోలాపూర్ కు చెందిన భక్తులు వెంకటేష్ చాట్ల వెంకటేష్పుష్ప, చాట్ల విశాల్ పట్టు వస్త్రాలు సమర్పించారు. బుధవారం రాత్రి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి కళ్యాణం ఘనంగా జరగనుంది. ఈ సందర్భంగా అత్యంత విలువైన ఐదు పట్టుచీరలు, ఐదు పట్టు పంచలు సమర్పించారు. వారి వెంట వైఎస్ఆర్ సీపీ రాష్ట్ర నాయకుడు వడ్లోజు వెంకటేష్ ఉన్నారు. ప్రతి బ్రహ్మోత్సవంలోనూ వడ్లోజు వెంకటేష్ తనదైన భక్తిని చాటుకుంటున్నారు. బ్రహ్మోత్సవ కల్యాణంలో శ్రీ స్వామివారికి, అమ్మవార్లకు ఈ పట్టు వస్త్రాలు అలంకరింపచేయాలని ఆయన ఆలయ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదగిరిగుట్ట ఆలయ ఈవో భవానీ శంకర్,ఆలయ అనువంశిక ధర్మకర్త బి. నరసింహమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# మదర్ డైరీని ఆదుకుంటాం

- **తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మదర్ డైరీ పాలకవర్గం భేటీ**

**జయభేరి, హైదరాబాద్ :**



మదర్ డైరీని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చారు. మదర్ డైరీ పాలకవర్గం మంగళవారం సిఎం రేవంత్ రెడ్డి తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నార్మల్ మదర్ డైరీ సంస్థ ప్రస్తుత స్థితిగతులను వివరించారు.

సానుకూలంగా స్పందించిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మదర్ డైరీ పురోగతికి ప్రభుత్వపరమైన సహాయ సహకారాలు అందిస్తుందని హామీ ఇచ్చారు.

సిఎం రేవంత్ రెడ్డితో భేటీ అయిన వారిలో ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్, నాగార్జున సాగర్ ఎమ్మెల్యే జయ వీరారెడ్డి, భువనగిరి ఎంపీ చామల కిరణ్ రెడ్డి, మదర్ డైరీ ఛైర్మన్ మధుసూదన్ రెడ్డి, విజయ డైరీ ఛైర్మన్ అమిత్ రెడ్డి, పాలకవర్గం సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 24 :**



రంగా రెడ్డి జిల్లా షాద్ నగర్ పట్టణం ఫరూక్ నగర్ లో యూసఫ్ ఉద్దీన్ ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందులో ముస్లిం సోదరులతో కలిసి ఎమ్మెల్సీ నవీన్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులతో ముచ్చటిస్తూ కలిసి విందు చేశారు. అనంతరం ముస్లిం సోదరులు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి, ఇతర నేతలకను శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ పిల్లి శారద శేఖర్,మాదేవ్ పూర్ సర్పంచ్ అనూష రవీందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ జూపల్లి శంకర్,మాజీ ఎంపిటిసి రవీందర్,బీఆర్ఎస్ నాయకులు బిలాల్,సరఫరాజ్ ఖలీద్ బిక్షపతి,సర్పంచ్ రవీందర్ రెడ్డి,దినేష్ సాగర్,శివ చారి,పిల్లి సాయి,సురేష్, వెంకటేష్,ప్రశాంత్ శ్రీను,వెంకట్, చంటి, శేఖర్,అనిల్ శ్రీకాంత్ పాల్గొన్నారు.



## ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులకు ఆల్ ది బెస్ట్

- **తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుని పరీక్ష కేంద్రానికి పయనంకండి**
- **ఒత్తిడికి గురి కాకుండా పరీక్షలు రాయండి**
- **విద్యార్థులు అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత మార్కులు సాధించాలి**
- **షాద్ నగర్ జయభేరి జర్నలిస్ట్ "బన్నె శ్రీకృష్ణ"**

**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 24 :**

ఇంటర్ పరీక్షలు రాసే విద్యార్థులు ఒత్తిడి లేకుండా, ప్రశాంతంగా, సమయపాలన పాటిస్తూ, ముందుగా సులభమైన ప్రశ్నలకు సమాధానాలు రాసి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలి. ఇంటర్ పరీక్షలు రాసే ప్రతి ఒక్క విద్యార్థి విజయం సాధించాలి. ముందుగా అందరు విద్యార్థులకు ఆల్ ది బెస్ట్. విద్యార్థులు పరీక్షా కేంద్రానికి బయలుదేరే ముందు తమ తల్లిదండ్రుల ఆశీర్వాదం తీసుకుని పరీక్ష కేంద్రానికి బయలుదేరండి.నిమిషాల నిబంధన ప్రకారం అరగంట ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవడం ముఖ్యం. ఉపాధ్యాయు ఇంటర్ బోర్డు సూచనల ప్రకారం అవసరమైన హాల్ టికెట్, స్టేషనరీ (పెన్నులు, పెన్సిళ్లు, ఇతర పరికరాలు) మర్చిపోకుండా తీసుకోవాలి. పరీక్షా సమయంలో విద్యార్థులు ముఖ్యమైన సూచనలు పాటించాలి.... నిర్ణీత సమయానికి ముందే చేరండి ఉన్నట్లయితే, అరగంట ముందే పరీక్షా కేంద్రానికి వెళ్లడం మంచిది.

**ప్రశ్నపత్రాన్ని బాగా చదవండి:** ప్రశ్నపత్రం వచ్చిన తర్వాత 510 నిమిషాల పాటు మొత్తం ప్రశ్నలను చదివి, ఏ ప్రశ్నలకు బాగా సమాధానాలు తెలుసో నిర్ణయించుకోవాలి. సులభమైన ప్రశ్నలకు ప్రాధాన్యత: మొదట మీకు బాగా వచ్చిన (సులభమైన) ప్రశ్నలకు సమాధానాలు రాయడం వల్ల ఆత్మవిశ్వాసం పెరుగుతుంది. సమయపాలన ప్రతి ప్రశ్నకు కేటాయించిన మార్కుల ఆధారంగా సమయాన్ని విభజించుకోండి.

**స్పష్టమైన చేతిరాత:** సమాధానాలు స్పష్టంగా, నీట్‌గా ఉండాలి. ముఖ్యమైన పాయింట్లను అండర్ లైన్ చేయండి. సందేహాలుంటే అడగండి. ప్రశ్నపత్రంలో ఏదైనా అస్పష్టంగా ఉంటే, వెంటనే ఇన్విజిలేటర్‌ను అడిగి స్పష్టత పొందండి. ప్రశాంతంగా అన్ని పరీక్షలు రాసి అన్ని సబ్జెక్టులలో ఉత్తీర్ణత సాధించాలని కోరుతున్న. మొదటి పరీక్ష మొదల నుండి ఆఖరి పరీక్ష వరకు అన్ని సబ్జెక్టుల లో ఉత్తీర్ణత సాధించాలని తల్లిదండ్రులు విద్యార్థులపై పెట్టుకున్న ఆశలు రెట్టింపుకావాలని విద్యారంగంలో ఉన్నత శిఖరాలకు చేరే అవకాశం ఇదే అని అందరి విద్యార్థులకు శుభం కలగాలని కోరుతూ షాద్ నగర్ జయభేరి జర్నలిస్ట్ మీ బన్నె శ్రీకృష్ణ.



## గ్రామ సమస్యలపై చర్చించిన బిఆర్ఎస్ పార్టీ నేతలు

- **వంగపల్లి బైపాస్ వద్ద మాజీ మంత్రి,సిద్ధిపేట ఎమ్మెల్యే హరీష్‌రావును మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ పార్టీ నేతలు**

**జయభేరి, యాదగిరిగుట్ట, పిభ్రవరి 24 :**

వరంగల్ పర్యటనలో భాగంగా మాజీ మంత్రి,సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్‌రావు మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని వంగపల్లి బైపాస్ వద్ద ఆగిన సందర్భంగా స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కర్రె వెంకటయ్య, బిఆర్ఎస్ పార్టీ పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, పెద్ద కందూకూర్ గ్రామ సర్పంచ్ గుండ్లపల్లి మంగమ్మవెంకటేష్ గౌడ్, మాజీ సర్పంచ్ తొటకూరి బీరయ్య, మాజీ ఉప సర్పంచ్ రేపాక స్వామి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కొల వెంకటేష్ గౌడ్, భీమగాని నర్సింహా మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావును కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. ఈ సందర్భంగా ప్రాంతీయ అభివృద్ధి, సాగు నీటి సదుపాయాలు, గ్రామ సమస్యలపై చర్చించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు స్వాగతించారు.

## పారిశుద్ధ్య కార్మికుల శ్రమ వెలకట్టలేనిది

- **పారిశుద్ధ్య కార్మికులు మాస్కులు ధరించి పని చేయాలని యాదగిరిగుట్ట మున్సిపల్ ఛైర్మన్ గుండ్లపల్లి వాణి-భరత్ గౌడ్ సూచించారు**



**జయభేరి, యాదగిరిగుట్ట, ఫిబ్రవరి 24 :**

ఆదర్శ మున్సిపాలిటీగా యాదగిరిగుట్టను తీర్చిదిద్దే క్రమంలో పారిశుద్ధ్య కార్మికుల శ్రమ వెలకట్టలేనిదని మున్సిపల్ చైర్మన్ గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ అన్నారు. ప్రస్తుతం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో శ్రీ లక్ష్మీనరసింహ స్వామి వారి బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. ప్రతినిత్యం వేలాది మంది భక్తులు విచ్చేస్తున్నారు. నూతనంగా పదవీ బాధ్యతలు చేపట్టిన గుండ్లపల్లి వాణి భరత్ గౌడ్ వరుసగా మౌలిక సదుపాయాల కల్పన పరిస్థితులను సమీక్షిస్తున్నారు. ఇప్పటికే విద్యుత్తు సమస్యలపై సమీక్షించారు. తాజాగా మంగళవారం తెల్లవారుజామున యాదగిరిగుట్ట పట్టణంలోని ప్రధాన రహదారులలో కొనసాగుతున్న పారిశుధ్యం పనులను స్వయంగా పరిశీలించారు. రహదారులకు ఇరువైపులా కంపచెట్లు లేకుండా శుభ్రం చేయాలని పారిశుద్ధ్య కార్మికులను ఆదేశించారు. రోగాల బారిన పడకుండా విధిగా మాస్కులు ధరించి రహదారులు శుభ్రం చేయాలని హితవు పలుకుతూ మాస్కులను పంపిణీ చేశారు. ఆమె వెంట మున్సిపల్ కౌన్సిలర్లు కాటబత్తిని స్వప్నఆంజనేయులు, పెలిమెల్లి లావణ్య శ్రీధర్ గౌడ్,బబ్బూరి శ్రీధర్,ముఖ్యర్ల మల్లేష్,బూడిద మధుతో పాటు సంబంధిత విభాగం అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## షాద్‌నగర్‌లో గంజాయి ముఠా అరెస్టు

- **వాహనాల తనిఖీలో పట్టుబడ్డ గంజాయి**
- **మీడియాకు వివరాలను వెల్లడించిన షాద్ నగర్ సీఐ విజయ్ కుమార్**




**జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 24 :**

రంగారెడ్డి జిల్లా షాద్‌నగర్ పట్టణంలో అక్రమ గంజాయి వ్యాపారంపై పోలీసులు దాడులు ముమ్మరం చేశారు. మంగళవారం సాయంత్రం వాహనాల తనిఖీలో భాగంగా ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని సుమారు ఒక కిలో నిషేధిత గంజాయిని స్వాధీనం చేసుకున్నారు.షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ సీఐ కె. విజయ్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం... పోలీసు సిబ్బంది ఆధ్వర్యంలో ఫరూఖ్‌నగర్ తెలంగాణ చౌరస్తా వద్ద తనిఖీలు నిర్వహిస్తుండగా ఇద్దరు అనుమానాస్పదంగా కనిపించారు. వారిని తనిఖీ చేయగా వారి వద్ద నుంచి సుమారు 1 కిలో గంజాయి లభించింది.పోలీసులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన శివం యాదవ్ (30), బీహార్‌కు చెందిన రజన్ కుమార్ చౌదరి (35) లను అరెస్ట్ చేసి, రెండు మొబైల్ ఫోన్లు, రూ.900 నగదు స్వాధీనం చేసుకున్నారు. విచారణలో ఫరూఖ్‌నగర్‌లో నివసిస్తున్న సంతు అనే వ్యక్తి వద్ద నుంచి కిలోల చొప్పున గంజాయి కొనుగోలు చేసి చిన్న ప్యాకెట్లుగా మార్చి విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నట్లు తెలిపారు.ఇద్దరు నిందితులను రిమాండ్‌కు తరలించగా, ప్రధాన నిందితుడు సంతు పరారీలో ఉన్నాడని పోలీసులు వెల్లడించారు. అతని కోసం గాలింపు చర్యలు కొనసాగుతున్నాయి.అక్రమ మాదకద్రవ్యాల వ్యాపారం గురించి సమాచారం ఉన్నవారు వెంటనే 100కు సమాచారం అందించాలని సిఐ విజయ్ కుమార్ పేర్కొన్నారు.



## పల్లె ప్రగతిలో సర్పంచుల పాత్ర కీలకం

- షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

జయభేరి, షాద్ నగర్, ఫిబ్రవరి 24 :

రంగారెడ్డి జిల్లా ముచ్చింతల్ గ్రామ పరిధిలో ఉన్న స్వర్ణ భారత్ ట్రస్టులో నిర్వహిస్తున్న నూతనంగా ఎన్నికైన రంగారెడ్డి జిల్లా సర్పంచ్ ల శిక్షణ కార్యక్రమానికి షాద్ నగర్ ఎమ్మెల్యే, ప్రభుత్వ రంగ సంస్థల కమిటీ చైర్మన్ వీర్లపల్లి శంకర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... గ్రామాల్లో అభివృద్ధి, సహృద్భావ వాతావరం సాధించడం లో సర్పంచుల పాత్ర కీలకం అని అన్నారు.ఎల్లవేళల ప్రజలకు అందుబాటులో ఉండి,గ్రామస్తులకు సేవ చేస్తే మంచి పేరు వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి సురేష్ మోహన్,డివిజనల్ పంచాయతీ అధికారి సాధన,మండల పంచాయతీ అధికారులు కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

## పాడి పశువుల ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చు




తుర్కపల్లి, ఫిబ్రవరి 24 :

పాడి పశువుల ద్వారా రైతులు అధిక ఆదాయం పొందవచ్చని రాజపేట మండల పశు వైద్యాధికారి డాక్టర్ చంద్రారెడ్డి అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలో శ్రీ లక్ష్మీనరసింహస్వామి డిగ్రీ కళాశాలలోని ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 విభాగం విద్యార్థులు క్యాంపును నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ చంద్రారెడ్డి మాట్లాడుతూ పాడి పశువుల ద్వారా ఎలా ఆదాయాన్ని పొందవచ్చని, వాటి పాల ఉత్పత్తిని పెంచవచ్చునని, పశువుల ఉత్పత్తిని పెంచవచ్చని, పశువులకు ఎటువంటి మేత వేయడం ద్వారా అధిక లాభాలు దిగుబడి వస్తాయని రైతులకు వివరించారు. రైతుల సమస్యలను, సందేహాలను అడిగి పరిష్కార మార్గాన్ని పొందే విధంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల కరుణాకర్, ఎన్ఎస్ఎస్ యూనిట్ 2 ప్రోగ్రాం ఆఫీసర్ కనక బాలరాజు, వాలంటీర్స్, రైతులు పాల్గొన్నారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన సదస్సు




జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 24 :

తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని రైతు వేదికలో కేంద్ర ప్రభుత్వం ద్వారా చేపట్టబడిన ప్రకృతి వ్యవసాయం పై రైతులకు అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఈఓ జెస్సీ మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం చేయుట వలన కలిగే ఉపయోగాలను వివరించారు.125 మంది రైతుల నేల ఆరోగ్య కార్డుల పంపిణీ చేసినట్లు తెలిపారు. రైతు పొలాల్లో ఉన్న భూసారము ఫలితాలు, పోషకాలు పరిమాణం తక్కువ లేదా ఎక్కువగా ఉన్నాయో అని తెలుస్తుందని, ఈ కార్డులో ఉన్న ఫలితాలను బట్టి రైతు ఎంత ఎరువులు వేసుకోవాలని తెలుస్తుందని అన్నారు. ఆ భూమి ఏ పంటకు ఉపయోగపడుతుందో తెలుస్తుందని తెలిపారు. ప్రకృతి వ్యవసాయము అనేది రసాయన ఎరువులు, పురుగుల మందులు వాడకుండా దేశి ఆవు పేడ, మూత్రం ఆధారంగా సాగు చేసే పద్ధతి, జీవామృతము, బీజామృతం వాడటం, ఆచ్ఛదనం మిశ్రమ పంటలు వేయడం ద్వారా పెట్టుబడి లేని వ్యవసాయము ఆరోగ్యకరమైన దిగుబడి సాధించవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ రైతులు, కృషి, సఖిలు పాల్గొన్నారు

## శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్యా చర్యలు తప్పవు.. ఎస్సై

జయభేరి, తుర్కపల్లి, ఫిబ్రవరి 24 :

శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే చట్టరీత్య చర్యలు తప్పవని ఎస్సై తకియోద్దీన్ అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో పోలీస్ స్టేషన్లో ఆయన వివరాలు తెలుపుతూ డిసెంబర్ 11న గ్రామపంచాయతీ ఎన్నికల మొదటి దశ సందర్భంగా తుర్కపల్లి మండలం ధర్మారం గ్రామంలో పోలింగ్ లెక్కింపు కేంద్రంలో లెక్కింపు ప్రక్రియ పూర్తయిన తర్వాత కొంతమంది వ్యక్తులు చట్ట విరుద్ధంగా గుంపులుగా గుమ్మికూడి తిరిగి ఎన్నికలు నిర్వహించాలని డిమాండ్ చేస్తూ పోలింగ్ లెక్కింపు కేంద్రంపై దాడి చేయడానికి ప్రయత్నించి పోలీసులపై రాళ్లు రువ్వి భయాందోళన సృష్టించి ఎన్నికల ప్రక్రియకు విఘాతం కలిగించి, ప్రజాశాంతికి భంగం కలిగించారని పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి దర్యాప్తు అనంతరం మంగళవారం 8 మంది నిందితులను అరెస్టు చేసి కోర్టులో హాజరు పరిచి జ్యుడీషియల్ కస్టడీకి తరలించినట్లు తెలిపారు. ప్రజలందరూ పోలీసులకు సహకరించాలని ,శాంతి భద్రతలను కాపాడాలని కోరారు.

## వధూవరులను ఆశీర్వదించి పెళ్లి కానుక



జయభేరి, డిండి :


డిండి మండలం తౌకులాపురం బి ఆర్ ఎస్ పార్టీ తవక్లాపూర్ గ్రామ సర్పంచ్ పొన్నగంటి కృష్ణయ్య తౌకలాపురం గ్రామంలో ఏ ఆడపిల్ల పెళ్లి అయిన పొన్నగంటి కృష్ణయ్య పెళ్లి కానుకగా తాను గెలిచిన తర్వాత ప్రమాణస్వీకారం రోజు ఏ ఆడపిల్ల పెండ్లి అయిన 5000 రూపాయలు ఇస్తానని తన ప్రమాణ స్వీకార అనంతరం చెప్పడం జరిగింది. మాట ప్రకారం తన సొంత డబ్బులతో మొదటి కార్యక్రమం చనమోని పార్వతమ్మ పర్వతాలు కుమార్తె చనమోని అనూష వివాహానికి సర్పంచ్ దంపతులిద్దరూ కలిసి వెళ్లి పెళ్లి కుమార్తెను ఆశీర్వదించి పెళ్లి కానుక గా 5000 రూపాయలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో చనమోని రాములు, చనమొని వెంకటయ్య, గాజుల వెంకట్ రాములు, సంపంగి శ్రీను, మద్దెల వెంకటేష్, ఎలిమినేటి ప్రశాంత్, సీమర్ల మల్లేష్, దుల్ల అలేందర్ తదితరులు పాల్గొన్నారు.

# మైసమ్మగూడాలో అడ్డగోలు అంతస్తులు

- జి+ రెండు అంతస్తుల అనుమతులు
- జి+5 అక్రమ నిర్మాణాలు
- అక్రమాలపై అధికారుల మౌనం
- అక్రమ నిర్మాణాలపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు

జయభేరి, మేడ్చల్ :

మేడ్చల్ సర్కిల్ గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని మైసమ్మగూడా లో అక్రమ నిర్మాణాలకు అడ్డు అదుపు లేకుండా పోయింది. నగర శివారు ప్రాంతం అవ్వడంతో శరవేగంగా అభివృద్ధి చెందుతుండగా అంతే వేగంగా అక్రమ నిర్మాణాలు వెలుస్తున్నాయి. ఇక్కడి ప్రజలు తమ ప్రాంతం అభివృద్ధి చెందుతుందని సంతోషించాలో లేక ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుందని ఆందోళన వ్యక్తం చేయాలో తెలియక అయోమయానికి గురవుతున్నారు. మైసమ్మగూడాలో రోజురోజుకు పెరిగిపోతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టాల్సిన అధికారులే అండగా నిలుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విచ్చలవిడిగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై పలువురు స్థానికులు మంగళవారం మేడ్చల్ జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేశారు.






### నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్థుల నిర్మాణాలు..

వడ్డించేవాడు మనవాడైతే.. బంతిలో ఎక్కడ కూర్చున్నా ఒకటే.. అనేది పాత సామెత మేడ్చల్ సర్కిల్ జిహెచ్ఎంసి అధికారులకు పక్కాగా సరిపోతుంది. గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాల విషయంలో అచ్చం అలాగే ఉంది అధికారుల పనితీరు చూస్తుంటే, డివిజన్ పరిధిలో అక్రమాలను ఉపేక్షించబోమని అధికారులు చెబుతున్నా అవి ప్రకటనలకు మాత్రమే పరిమితం అయ్యాయి. గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలో నిత్యం ఏదో ఒకచోట అక్రమ నిర్మాణాలు జోరుగా కొనసాగుతున్నాయి. ఒకరు జి+ రెండు అంతస్తులు అనుమతులతో జి+ ఐదు లేదా ఆరు అంతస్తుల భవనాలు నిర్మాణాలు చేస్తుంటే మరొకరు రేషిడెన్షియల్ అనుమతులు తీసుకొని కమర్షియల్ నిర్మాణాలు చేస్తున్నారు. మరికొందరు అయితే వ్యవసాయ భూమిని నాలా కన్వర్షన్ లేకుండానే నిర్మాణాలు చేస్తున్నారు. ఇలా నిత్యం గుండ్లపోచంపల్లి పరిధిలో ఏదోఒక చోట ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ ప్రభుత్వ ఖజానాకు భారీగా నష్టాన్ని కలిగిస్తున్నారు. ఇంతలా అక్రమాలు జరుగుతున్న వాటిని గుర్తించి చర్యలు తీసుకోవాల్సిన టౌన్ ప్లానింగ్ అధికారుల మౌనం వెనుక ఆంతర్యం ఏమిటి అనే ప్రశ్నలకు సమాధానాలు తెలియడం లేదని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమ నిర్మాణాలను నిర్మూలన కోసం హైడ్రా తీసుకువచ్చి అక్రమార్కులకు చెమటలు పట్టిస్తుంటే మేడ్చల్ సర్కిల్ అధికారులు దానికి భిన్నంగా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్నారని వాదనలు వినిపిస్తున్నాయి. గుండ్లపోచంపల్లి డివిజన్ పరిధిలోని మైసమ్మగూడలో ఎక్కడ చూసినా విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు సాగుతున్నాయి. ఇక్కడ మల్లారెడ్డి విద్యాసంస్థలు ఉండటంతో విద్యార్థుల వసతి కోసం హాస్టళ్ల వ్యాపారానికి చాలా డిమాండ్ ఉంది. దింతో కొందరు బిల్డర్ల అవతారం ఎత్తి ఇష్టానుసారంగా భావన నిర్మాణాలు చేస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి ఎలాంటి సెట్ బ్యాక్స్ లేకుండా జి+ రెండు అంతస్తుల అనుమతులతో ఐదు అంతస్తుల భవనాలను నిర్మిస్తున్నారు. ఇలాంటి అక్రమాలను అరికట్టేందుకే ప్రభుత్వం ఏర్పాటు చేసిన టౌన్ ప్లానింగ్ అధికారులు మాత్రం అక్రమ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అధికారుల అండదండలతో అక్రమార్కులు రెచ్చిపోతున్నారని అధికారుల చేతివాటం ఉండటంతో ఇలాంటి నిర్మాణాలు రోజురోజుకు పెరిగిపోతున్నాయని పలువురు అధికారుల తీరుపై విమర్శలు చేస్తున్నారు.

### జిల్లా కలెక్టర్ కు స్థానికుల పిర్యాదు..

మేడ్చల్ సర్కిల్ పరిధి గుండ్లపోచంపల్లి డివిజన్ మైసమ్మగూడలో విచ్చలవిడిగా వెలుస్తున్న అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని మంగళవారం పలువురు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో పిర్యాదు చేశారు. మైసమ్మగూడా లో నిబంధనలకు విరుద్ధంగా రోజుకో భావన నిర్మాణం వెలుస్తుందని అక్రమ నిర్మాణాలపై అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. జి+ రెండు అంతస్తులు అనుమతులు తీసుకొని అక్రమ దారిలో ఐదు అంతస్తుల నిర్మాణాలు చేస్తున్నారని దింతో ప్రభుత్వ ఆదాయానికి భారీగా నష్టం ఏర్పడుతుందని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఇరుకు రోడ్లలో ఇష్టానుసారంగా నిర్మాణాలు చేయడం వల్ల పార్కింగ్, డ్రైనేజి వ్యవస్థ అస్తవ్యస్తంగా మారుతుందని ఇకనైనా జీహెచ్ఎంసీ అధికారులు అక్రమ నిర్మాణాలపై దృష్టి సారించి అడ్డుకట్ట వేయాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.



## ఫోటోగ్రాఫర్ పై దాడి చేసిన వ్యక్తులకు కఠిన శిక్ష పడాలి

జయభేరి, దేవరకొండ :

మిర్యాలగూడెం తిరుమలగిరి ఫంక్షన్ హాల్ లో ఫంక్షన్లో మధు ఫోటోగ్రాఫర్ పై తీవ్రంగా దాడి చేసి కెమెరాలను పగలగొట్టిన కేసులో ఫోటో వీడియో కెమెరా లను ధ్వంసం చేయడం హేయమైన చర్య అని దేవరకొండ నియోజకవర్గం ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కానుగుల ఆంజనేయులు అన్నారు. మంగళవారం దేవరకొండ CI కు దాడికి పాల్పడిన వారిని కఠినంగా శిక్షించాలని ఫిర్యాదును అందించారు. సభ్య సమాజం తలదించుకునే విధంగా ఒక వీడియో ఫోటోగ్రాఫర్ పై పాశవికంగా దాడి చేయడం సరికాదని తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ దేవరకొండ.

## అక్రమంగా బర్రెలను తరలిస్తున్న డీసీఎం



జయభేరి, కొండమల్లేపల్లి :

కొండమల్లపల్లి మీదుగా హైదరాబాద్ కు 20 బర్రెలను ఒక డిసిఎంలో ఎక్కించి వాటిని దూరంగా హింసిస్తూ తాళ్లతో కట్టివేసి నీళ్లు , ఆహారం పెట్టకుండా ఒకదాని ఒకటి కుక్కి క్రూరంగా హైదరాబాద్ తరలిస్తుండగా పట్టుబడి చేసి ఇద్దరు పై కేసు నమోదు చేయనైనది ఎస్సై కొండమల్లేపల్లి ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## ఇరిగి శంకర్ ని పరామర్శించిన మైనంపల్లి సర్పంచ్



జయభేరి, దేవరకొండ :

దేవరకొండ పట్టణంలో బావిలో పడి ప్రమాద వశాత్తు తన కుమారుడిని కోల్పోయిన మైనంపల్లి గ్రామ పాలన అధికారి ఇరిగి శంకర్ ని నేడు వారి స్వగ్రామం అనుముల మండలం యాచారం గ్రామానికి వెళ్లి పరామర్శించిన మైనంపల్లి సర్పంచ్ ,మండల సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్ ,దేవరకొండ ఎమ్మెల్యే బాలునాయక్ చరావాణిలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. అయన వెంట దుబ్బతండా సర్పంచ్ కొండల్ నాయక్, మర్రిచెట్టు తండా సర్పంచ్ గీత జైలాల్ ,కాచారాజు పల్లి సర్పంచ్ బాబురామ్, దాసర్లపల్లి సర్పంచ్ శివ తదితరులు ఉన్నారు.

# నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇగ్నైట్ ప్రాజెక్ట్ ఎక్స్పో




జయభేరి, మేడ్చల్ :

విద్యార్థులకు చదువుతో పాటు సాంకేతిక పరిజ్ఞానం ఎంతో అవసరమని జె.ఎన్. టి.యూ. హెచ్ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి తెలిపారు. సోమవారం నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో ఇగ్నైట్ 2కే26 పేరుతో జాతీయ వైజ్ఞానిక ప్రదర్శన నిర్వహించారు. ఈ ప్రదర్శనలో నాలుగు రాష్ట్రాల 28 కళాశాలల నుండి 851 బృందాల విద్యార్థులు తమ ప్రతిభతో తయారు చేసిన ఆవిష్కరణలను ప్రదర్శించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిలుగా జె.ఎన్.టి.యూ.హెచ్ వైస్ ఛాన్సలర్ కిషన్ కుమార్ రెడ్డి, పీవీ ఫౌండేషన్ చైర్మన్ పీవీ ప్రభాకర్, ఎస్ఎంస్ గ్రూప్స్ చైర్మన్ మంజుల రావు, మెరైన్ ఇంజనీరింగ్ జితిందర్ సింగ్ హాజరై ప్రదర్శనలను తిలకించి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. అనంతరం కిషన్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు నూతన ఆవిష్కరణలు వైపు దృష్టి సరించినప్పుడే నైపుణ్యం బయట పడుతుందన్నారు. నూతన ఆవిష్కరణలను ప్రదర్శించి ప్రత్యేకత కలిగి ఉంటే వాటికి పేటెంట్ హక్కులను పొంది అభివృద్ధి వైపు అడుగులు వేయవొచ్చని సూచించారు. అనంతరం పీవీ ప్రభాకర్ మాట్లాడుతూ నేటి సమాజం ఎదుర్కుంటున్న నిజ జీవిత సమస్యలను గుర్తించి వాటికి అనుగుణంగా సృజనాత్మక పరికరాలు ఉండాలని అందుకు తగ్గ నైపుణ్యాలను పెంపొందించుకోవాలని ఇటువంటి ఎక్స్పో ల వల్ల జ్ఞాన సముపార్జనే కాకుండా, నాయకత్వ లక్షణాలు కూడా మెరుగుపర్చుకోవడానికి ఇదొక సదవకాశం అని తెలిపారు. నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల కార్యదర్శి జె.త్రిశూల్ రెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని జరగాలని తద్వారా నూతన ఆవిష్కరణలు జరుగుతాయని తెలిపారు. నేడు జరిగిన ప్రాజెక్టు ఎక్స్పో వల్ల విజ్ఞార్జన జరుగుతుందని అందువల్ల పరిశ్రమలు, విద్యాసంస్థల మధ్య ఉన్న అంతరని తగ్గిస్తుందని అందుకు తమ కళాశాలలో ఉన్న కేంద్ర గ్రంథాలయం కూడా ఎంతో సహకరించగలదని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సింహారెడ్డి ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ నర్సింహారెడ్డి, కార్యదర్శి త్రిశుల్ రెడ్డి, ట్రెజరర్ త్రిలోక్ రెడ్డి, డైరెక్టర్ మోహన్, ప్రిన్సిపాల్ లోకానాథ్ తదితరులు పాల్గొన్నారు.



# కాకతీయ పాఠశాలలో షీటీం అవగాహన సదస్సు

- ఎస్పీ ఆదేశానుసారం కార్యక్రమం

జయభేరి, దేవరకద్ర :



మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం లోని కాకతీయ మోడల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం షి టీం విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించింది. జిల్లా ఎస్పీ డి.జానకి ఆదేశానుసారం ఆంటీ విమెన్ ట్రాఫికింగ్ పోలీస్ తరపున మహబూబ్ నగర్ జిల్లా మహిళా పోలీస్ స్టేషన్ ఎస్ఐ సుజాత, మహబూబ్ నగర్ జిల్లా పోలీస్ కళా బృందం తరపున డి. రాములు, జగదీష్, బాలరాజ్ గారు, షీ టీం అవగాహన సదస్సు బృందం తరపున అఖిల్ ల భాగస్వామ్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి ఎస్ఐ సుజాత మాట్లాడుతూ అక్రమ రవాణా, ఆన్లైన్ మోసాలు, వంటి వాటి బారిన పడకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలి అనే అంశాలపై అవగాహన కలిగించారు. కళా బృందం నుంచి డి.రాములు మాట్లాడుతూ మద్యపానం, ధూమపానం వల్ల కలిగే నష్టాలు తెలియజేస్తూ, మన చుట్టూ ఉన్న వారికి అవగాహన కల్పిస్తూ,అటువంటి అలవాట్లకు దూరంగా ఉంటూ లైసెన్స్ లేకుండా,అదేవిధంగా మద్యం సేవించి వాహనాలు నడపరాదన్నారు. కార్యక్రమంలో జగదీష్ , బాలరాజ్ ల పాటల రూపంలో మంచి చెడ్డలను ఉపాధ్యాయుల సహకారంతో తెలుసుకుంటూ, చట్టాలను గౌరవిస్తూ, విద్యార్థులు అక్షరాలను ఆయుధాలుగా మలుచుకుని అందమైన, ఆదర్శ ప్రాయమైన జీవితాన్ని పొందే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. షీ టీం నుంచి అఖిల్ మాట్లాడుతూ నేటి సమాజంలో అక్కడక్కడ ఆడవారిపై జరుగుతున్న దాడుల నుంచి రక్షించేందుకు అప్రమత్తత, అవగాహన కలిగి ఉండాలని, అమ్మాయిలు చదువు వలన కుటుంబం స్థితిగతులు మారడంతో పాటు సమాజం అభివృద్ధిని సాధిస్తుందన్నారు. పాఠశాల కరస్పాండెంట్ గౌని రాయిరెడ్డి మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమం ద్వారా సమాజ చైతన్యానికి కృషి చేస్తున్న జిల్లా ఎస్పీ డి.జానకి, వారి ఆదేశాలతో పాఠశాలలు మరియు కళాశాలల్లో అవగాహన కల్పిస్తున్న పోలీసుల బృందానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎలియాస్ కోలా, వైస్ ప్రిన్సిపాల్ బనశంకర్ మరియు ఉపాధ్యాయ బృందం పాఠశాల ఆయా తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు. నిర్వాహకులకు విద్యార్థుల తల్లిదండ్రుల తరపున పోలీస్ శాఖకు కృతజ్ఞతలు తెలిపారు.

# రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో..
# నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం వస్తుంది

- ఆదిలాబాద్ జిల్లా జైలులో మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను పరామర్శించిన కేటీఆర్

**జయభేరి, ఆదిలాబాద్, ఫిబ్రవరి 24 :**



ఆదిలాబాద్ జిల్లా జైలులో ఉన్న మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ బాల్క సుమన్‌ను బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పరామర్శించారు. జైలులో పెడితే మా నాయకులు భయపడుతారని కాంగ్రెస్ నేతలు అనుకుంటున్నారని, ఇలాంటి ఉడుత ఊపులకు తాము భయపడబోమని కేటీఆర్ చెప్పారు. బాల్క సుమన్ ఇవాళ కొత్తగా జైలుకుపోలేదని, తెలంగాణ ఉద్యమ సమయంలో ఆరు నెలలు జైల్లో ఉన్నాడని తెలిపారు.రేవంత్ రెడ్డి ప్రభుత్వం మున్సిపాలిటీల్లో అక్రమంగా అధికారాన్ని హస్తగతం చేసుకుందని కేటీఆర్ ఆరోపించారు. ఆదేమని ప్రశ్నించిన బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ గూండాలతో దాడులు చేయించిందని విమర్శించారు. క్యాతన్‌పల్లిలో ఛైర్మన్, వైస్ ఛైర్మన్ ఎన్నికలో జరిగిన అక్రమాన్ని ప్రశ్నించినందుకు బాల్క సుమన్‌ను జైల్లో పెట్టారని మండిపడ్డారు. 'రేవంత్ రెడ్డీ గుర్తుపెట్టుకో.. నువ్వు మళ్లీ చిప్పకూడు తినే సమయం కచ్చితంగా వస్తుంది' అని ముఖ్యమంత్రిని హెచ్చరించారు. కేటీఆర్ ఇంకా మాట్లాడుతూ.. 'కాంగ్రెస్, బీజేపీ పార్టీలు మున్సిపల్ ఎన్నికల్లో రాష్ట్రవ్యాప్తంగా అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాయి, బీఆర్ఎస్ అభ్యర్థులను భయభ్రాంతులకు గురిచేశారు. కొన్ని మున్సిపాలిటీల్లో ప్రజాతీర్పును అపహాస్యం చేసేలా వ్యవహరించారు.

మంచిర్యాల జిల్లా క్యాతన్‌పల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ ఆధిపత్యాన్ని ప్రదర్శించింది. 22 చోట్లకుగానూ 14 స్థానాల్లో గెలుపుతో స్పష్టమైన మెజారిటీ వచ్చింది. కాంగ్రెస్ పార్టీ ఏడు స్థానాల్లో మాత్రమే గెలిచినా అధికార దాహంతో ప్రజాతీర్పును అపహాస్యం చేసింది. సీఎం, స్థానిక మంత్రి సూచనలకు అనుగుణంగా అధికారులు వారికి తొత్తులుగా మారి ప్రజాతీర్పును ఎగతాళి చేశారు' అని మండిపడ్డారు. 'మరికొన్ని మున్సిపాలిటీలలోనూ ఇదే రీతిన వ్యవహరించారు. మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా ప్రవర్తించినా కనీసం మంత్రి స్పందించలేదు. దేశ చరిత్రలో ఇంత ఘోరమైన రాజకీయం లేదు. బాల్క సుమన్‌ను ఇక్కడ జైలులో ఉంచి వారి డ్యూటీకి ఆటంకం కలిగించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి పోలీసులను బూతులు తిట్టినా కేసు పెట్టలేదు. బీజేపీ ఎంపీ అరవింద్ పోలీసులను తిట్టినా కేసులు పెట్టలేదు.

అధికార పార్టీ ప్రజాతీర్పును అపహాస్యం చేస్తుంటే.. ప్రశ్నించిన మా పార్టీ కార్యకర్తలపై కేసులు పెట్టారు. మూడు కోట్ల ఆఫర్ ఇచ్చినా మా కౌన్సిలర్లు లొంగలేదు. సీపీఐ కౌన్సిలర్లు సైతం నిబద్ధతతో ఉన్నారు. పొత్తుధర్మాన్ని పాటిస్తున్నారు' అని కేటీఆర్ చెప్పారు.'బాల్క సుమన్‌ను జైలులో పెట్టారు. ఆయనకు జైలు కొత్త కాదు. ఆరు నెలలు వివిధ సందర్భాల్లో జైలులో ఉన్నారు. జైలులో పెడితే భయపడతారనుకుంటే పొరపాటే. రేవంత్ రెడ్డికి మళ్ళీ చిప్పకూడు తినే సమయం వస్తుంది. పోలీసులను బూతులు తిడితే కేసులు పెట్టని డీజీపీ బీఆర్ఎస్ నేతలపై మాత్రం కేసులు పెట్టి జైలుకు పంపుతున్నారు. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. తిరిగి రాష్ట్రంలో గులాబి జెండా ఎగురుతుంది. ఏ కలుగులో దాక్కున్నా అరాచకాలు చేసిన వారిని వదిలే ప్రసక్తే లేదు. రాజ్యాంగాన్ని, చట్టాలను తుంగలో తొక్కుతున్న వారిని వదలం. క్యాతన్ పల్లి, ఇబ్రహీం పట్నం, ఖానాపూర్‌లో వెంటనే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేస్తున్నాం' అన్నారు.'నిజాయితీగా ఎన్నిక జరిగే విధంగా చూడాల్సిన బాధ్యత ఎన్నికల సంఘంపై ఉంది. అధికారుల ముసుగులో అధికార పార్టీకి వత్తాసు పలికే వారిని వదలం. క్యాతన్‌పల్లిలో మహిళా కౌన్సిలర్లపై అసభ్యంగా వ్యవహరించిన వారిపై చట్టపరంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మిపై సైతం కేసు పెట్టారు. కాంగ్రెస్ పార్టీ ప్రజాస్వామ్యాన్ని అగౌరవపరుస్తున్నది. అధికార పార్టీకి ప్రజలు బుద్ధిచెప్పే రోజు వస్తుంది. బాల్క సుమన్‌ను దగ్గరలో ఉన్న జైలులో పెట్టకుండా దూరంగా ఉన్న జైలులో పెట్టి.. దోమలు ఎక్కువగా ఉన్న గదిలో ఉంచి వేధిస్తున్నారు. వీటన్నింటిని గుర్తుపెట్టుకుంటాం' అని వార్నింగ్ ఇచ్చారు.



# ప్రభుత్వ ఉద్యోగులకు క్యాష్ లెస్ హెల్త్ స్కీమ్

- ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డు ఇవ్వాలని ప్రభుత్వ నిర్ణయం
- దేవరకద్ర ఎమ్మెల్యే జిఎంఆర్ వెల్లడి

**జయభేరి, దేవరకద్ర :**



రాష్ట్రప్రభుత్వ ఉద్యోగులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) అన్నారు. ఉద్యోగులకు క్యాష్ లెస్ హెల్త్ స్కీమ్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అందులో భాగంగానే ప్రతి ఉద్యోగికి డిజిటల్ హెల్త్ కార్డును ఇవ్వాలని నిర్ణయించడం జరిగిందన్నారు. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న క్యాష్ లెస్ హెల్త్ స్కీంకు మంత్రివర్గం మంగళవారం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. సచివాలయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సుమారు ఐదున్నర గంటలపాటు కేబినెట్ సమావేశం జరిగిందన్నారు. ఈ సమావేశంలో ప్రభుత్వం ఉద్యోగుల కోసం ఈ నిర్ణయం తీసుకున్నదన్నారు. ఉద్యోగుల ఆరోగ్య ఆర్థిక భద్రత దృష్టిలో పెట్టుకొని దేశంలోనే ఆదర్శ వంతమైన ఈ కొత్త పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతుందన్నారు. త్వరలోనే ఈ పథకం ప్రారంభమవుతుందన్నారు. ఉద్యోగులు తమ బేసిక్ పేలో 1.5 శాతం చెల్లిస్తే మిగతా మొత్తాన్ని ప్రభుత్వమే సమకూరుస్తుందన్నారు. ఏడాదికి ఉద్యోగులు రూ.528 కోట్లు తమ వాటాగా చెల్లిస్తే.. ప్రభుత్వం కూడా రూ. 528,కోట్లు ఇస్తుందన్నారు. మొత్తం రూ.1.056 కోట్లతో క్యాష్ లెస్ ఎంప్లాయిస్ హెల్త్ స్కీం అమలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. దీనివల్ల 3.56 లక్షల రెగ్యులర్ ఉద్యోగులు, 2.88 లక్షల పెన్షనర్లు వారిపై ఆధారపడ్డ కుటుంబ సభ్యులు మొత్తం 17.07 లక్షల మందికి ఈ పథకం ద్వారా లబ్ధి చేకూరుతుందని ఎమ్మెల్యే జిఎంఆర్ తెలిపారు.

# ఇంటర్మీడియట్ పరీక్ష గదులలో ఉన్నటువంటి సమస్యలపై దేవరకొండ ఆర్టిఓ కి వినతి పత్రం

**జయభేరి, దేవరకొండ :**




అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 25 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు విద్యార్థులు పరీక్ష తరగతి గదులలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దేవరకొండ ఆర్డిఓ కి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ ఫిబ్రవరి 25 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి కావున మన దేవరకొండ నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్న విద్యార్థులు పరీక్ష రాసే గదులలో విద్యుత్ లైట్లు, ఫ్యాన్స్ , మంచినీటి వసతి లేక పరీక్ష గదులలో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతూ పరీక్షలు రాస్తున్న పరిస్థితిని విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. కావున దేవరకొండ నియోజకవర్గం లో ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతున్న పరీక్ష గదులలో విద్యుత్ లైట్లు, ఫ్యాన్ మంచినీటి వసతి కల్పించవలసిందిగా కోరుకుంటున్నాము అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర జాయింట్ సెక్రెటరీ శివరామరాజు, యలమల హేమసుందర్ రాకేష్, సాయి, శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించడంలో నిమగ్నమైన 5వ వార్డ్ కౌన్సిలర్

**జయభేరి, దేవరకొండ :**

దేవరకొండ మున్సిపాలిటీలోని 5వ వార్డు కౌన్సిలర్ శ్రీకన్య సేవ్య నాయక్ ఆధ్వర్యంలో నందీశ్వర్ నగర్ చైతన్య స్కూల్ సమీపంలో వర్షాల కారణంగా రోడ్లపై పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు మురికి కాలువలను కూడా పూర్తిగా శుభ్రం చేయించడం మురుగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించి ప్రజలకు ఉపశమనం కల్పించారు. ఐదవ వార్డు కాలనీ ప్రజలు కౌన్సిలర్ ను ప్రత్యేకంగా అభినందించినారు.

# రహదారి ఆక్రమణల తొలగింపు



**జయభేరి, మేడ్చల్ :**

మేడ్చల్ సర్కిల్ పరిధిలోని గుండ్లపోచంపల్లి లో జోనల్ కమిషనర్ సందీప్ కుమార్ ఝా ఆదేశాల మేరకు రహదారి ఆక్రమణలను పట్టణ ప్రణాళిక విభాగం అధికారులు తొలగించారు. రహదారి పై రాకపోకలకు ఆటంకం కలిగిస్తున్న వ్యాపారం సముదాయాల వద్ద రహదారులను ఆక్రమించి ఏర్పాటుచేసిన షెడ్డులతో పాటు నిర్మాణాలను జెసిబి తో కూల్చివేశారు. ఆక్రమణలకు పాల్పడితే సహించేది లేదని సర్కిల్ కమిషనర్ సుదాంషు హెచ్చరించారు. కూల్చివేతల్లో పట్టణ ప్రణాళిక అధికారి సుకన్య తదితరులు పాల్గొన్నారు.



# నీటి ఎద్దడి నివారణకు చర్యలు

- ఎమ్మెల్యే జిఎంఆర్ ఆదేశానుసారం ముందస్తు ప్రణాళిక

**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ పరిధిలో వచ్చే వేసవి కాలాన్ని పురస్కరించుకొని తాగు నీటి ఎద్దడి నివారణకు మున్సిపాలిటీ కార్యవర్గం శ్రీకారం చుట్టింది. ఈ సందర్భంగా దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి (జిఎంఆర్) సూచన మేరకు మంగళవారం మున్సిపాలిటీ చైర్మన్ దమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగేంధర్ రెడ్డిల ఆధ్వర్యంలో తాగునీటి ఎద్దడి నివారణకు ముందస్తు ప్రణాళిక సిద్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాలలో పర్యటించి ప్రజలతో చర్చించారు. అలాగే డ్రైనేజీ సమస్యలను కూడా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ మేనేజర్ సత్యా నాయక్, కౌన్సిలర్ కురువ జట్రం బీరప్ప, నాయకులు పొట్టలి జగన్మోహన్ రెడ్డి, మెకానిక్ గొల్ల శీను, మాజీ వార్డు సభ్యులు రామస్వామి లతో పాటు మున్సిపాలి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పెద్ద రాజమూర్ లో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలు




**జయభేరి, దేవరకద్ర :**

మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర నియోజకవర్గం పరిధిలోని దేవరకద్ర మండలంలోని ఎంపియుపిఎస్ పెద్దరాజమూరు పాఠశాలలో మంగళవారం స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులై పాఠశాల కార్యక్రమాలను చక్కగా నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడిగా అభిరామ్, ఉపాధ్యాయులు గా ప్రత్యూష, అనన్య, దీక్షిత, కృష్ణప్రియ ,శైలజ, మానస, ప్రణీత్ ,సురేందర్, భరత్, అజయ్, పీఈటీగా దేవరాజు వారి విధులను చక్కగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధ్యాయులుగా బాధ్యతలు నిర్వహించడం ఎంత కష్టమో.. అని విద్యార్థులను క్రమశిక్షణతో తీర్చిదిద్దడం లాంటి విధులను ఉపాధ్యాయులు ఎంత నిబద్ధతతో చేస్తారో.. అని స్వయంగా తెలుసు కున్నామన్నారు. అనంతరం చక్కగా బోధించిన ఉపాధ్యాయులుగా వ్యవహరించిన విద్యార్థులకు మొదటి మరియు రెండవ బహుమతులు మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్క స్టూడెంట్ ఉపాధ్యాయులకుకు ప్రోత్సాహక బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు డి.కవిత, ఉపాధ్యాయులు కే. శంకర్, కే.వెంకటేశ్వర్లు తదితరులతో పాటు ఆయా తరగతుల విద్యార్థులు పాల్గొన్నారు.

# బాధితుడిని మాజీ ఎమ్మెల్యే ఆల పరామర్శ



**జయభేరి, దేవరకద్ర :**

హైదరాబాద్ బాద్ లో చికిత్స పొందుతున్న బాధితుడ్ని మంగళవారం దేవరకద్ర నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి పరామర్శించారు. కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన ఉదయ్ కుమార్ రోడ్డు ప్రమాదంలో గాయపడి హైదరాబాద్ లోని ఓ ఆసుపత్రి చికిత్స పొందుతున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల హైదరాబాద్ కు వెళ్లి బాధితుడు ఉదయ్ కుమార్ ని ఆయన నివాసంలో పరామర్శించారు. మాజీ ఎమ్మెల్యే ఆల వెంట గ్రామ నాయకుడు తుమ్మల శేఖర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం

- మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్మన్



**జయభేరి, దేవరకద్ర :**

ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం అని మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మున్సిపాలిటీ చైర్మన్ దుమయంతి గోవర్ధన్ రెడ్డి, వైస్ చైర్మన్ యుగేంధర్ రెడ్డిలు అన్నారు. దేవరకద్ర మున్సిపాలిటీ లోని తాయమ్మ వీధిలో నెలకొన్న సమస్యలను మంగళవారం వారు మున్సిపాలిటీ కౌన్సిలర్లతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడున్న ప్రజలతో మాట్లాడి పలు నిర్ణయాలు తీసుకున్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి అధిక ప్రాధాన్యత ఇస్తామన్నారు. అలాగే అక్కడున్న సమస్యలను వారు స్వయంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ తో పాటు మున్సిపాలిటీ కౌన్సిలర్లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# వైన్ కలర్ డ్రెస్.. ప్రియాంక జడలో కిరీటం!




ప్రియాంక చోప్రా ఈ ప్రమోషన్ల కోసం వైన్ టోన్డ్ సిల్క్ శాటిన్ దుస్తులను ఎంచుకుంది. హాల్టర్ నెక్, బ్యాక్‌లెస్ డిజైన్‌తో కూడిన టాప్ ఆమెకు ఒక డ్రామాటిక్ లుక్ ఇచ్చింది. నడుము దగ్గర ఉన్న గ్యాదర్డ్ డిటెయిల్స్ ఆమె రూపానికి ఒక స్మూత్ ఫినిషింగ్‌ను అందించాయి. దీనికి జతగా ఆమె శాటిన్ షిఫాన్ ఫ్యాబ్రిక్‌తో చేసిన హరేమ్ ప్యాంట్స్ ధరించింది. ఈ ప్యాంట్స్ యొక్క అసమానమైన వేస్ట్‌బ్యాండ్ ఆమె నావెల్ పియర్సింగ్‌ను హైలైట్ చేస్తూ, సినిమాలో ఆమె పోషిస్తున్న 'ఎర్సెల్' పాత్రలోని తీవ్రతను ప్రతిబింబించింది. జిమ్మెర్‌మాన్ బ్రాండ్‌కు చెందిన ఈ అవుట్‌ఫిట్ ధర ఇప్పుడు అందరినీ ఆశ్చర్యపరుస్తోంది. హాల్టర్ నెక్ టాప్ ధర రూ. 77,700, హరేమ్ ప్యాంట్స్ ధర రూ. 1,43,300.. అంటే కేవలం ఈ డ్రెస్ మొత్తం ఖరీదు అక్షరాలా రూ. 2,21,000. ఇది మాత్రమే కాదు, ఆమె పాదాలకు ధరించిన కాసాడెయి బ్రాండ్ 'సమురాయ్ బ్లేడ్ పంప్స్' ధర సుమారు రూ. 42,418. ఇలా తల నుండి కాలి వరకు ఆమె ధరించిన వస్తువుల విలువ చూస్తుంటే సామాన్యులకు అందని ద్రాక్షలానే అనిపిస్తుంది. ప్రియాంక ఈ లుక్ కోసం తన జుట్టును రకరకాల జడలతో అలంకరించుకుంది. ఒక జడను తన తల చుట్టూ కిరీటంలా చుట్టుకోవడం ఒక హైలైట్ అని చెప్పవచ్చు. ముఖానికి బ్రౌన్ మరియు న్యూడ్ పింక్ టోన్లలో మేకప్ వేసుకుని, షార్ప్ కాంటౌరింగ్‌తో కనిపించింది. ఒక ఫోటోలో ఆమె ధరించిన బ్లాక్ హ్యాట్ మరియు మెడలోని భారీ బంగారు రంగు నగలు ఆమె వ్యక్తిత్వానికి మరింత మెరుపుని జోడించాయి. గ్లోబల్ ఫ్యాషన్ వేదికలపై ప్రియాంక చోప్రా ఎప్పుడూ భిన్నంగా ఉండటానికి ప్రయత్నిస్తుంది. 'ది బ్లఫ్' సినిమాలో పైరేట్ గా నటిస్తున్న ఆమె, ఆ పాత్రకు తగ్గట్టుగానే తన ఫ్యాషన్ స్టైల్‌ను మార్చుకుంది. ఈ ఖరీదైన అవుట్‌ఫిట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో ట్రెండింగ్‌లో ఉంది.



## నాని ఆయా షేర్‌పై అనవసరపు ట్రోల్స్ ..

నాచురల్ స్టార్ నాని హీరోగా, కయాదు లోహర్ హీరోయిన్‌గా దర్శకుడు శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్న భారీ చిత్రం ది పారడైజ్ నుంచి ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఫస్ట్ సాంగ్ 'ఆయా షేర్' రీసెంట్‌గా విడుదలైంది. భారీ అంచనాల మధ్య వచ్చిన ఈ పాట ప్రేక్షకులను ఆకట్టుకుంటూనే సోషల్ మీడియాలో వివాదానికి కూడా దారి తీసింది. 'ఆయా షేర్' పాట వినగానే హుక్ అయ్యేలా ఉందని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. మాస్ బీట్ , విజువల్స్, నాని స్క్రీన్ ప్రెజెన్స్ అన్నీ కలిసి పాటకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ముఖ్యంగా నాని చేసిన డాన్స్ మూమెంట్స్ అభిమానులను మెప్పిస్తున్నాయి. అయితే ఈ పాటపై కొందరు నెటిజన్లు నెగిటివ్ ప్రచారం చేయడం గమనార్హం. ఈ తెలుగు పాటను మలయాళం స్టైల్ అంటూ ట్రోల్ చేయడం సోషల్ మీడియాలో చర్చకు దారి తీసింది. అంతేకాదు, నాని చేసిన డాన్స్ స్టెప్స్‌పై కూడా విమర్శలు వస్తున్నాయి. కొంతమంది మాత్రం ఇది కేవలం సోషల్ మీడియా ట్రెండ్ కోసం చేస్తున్న ట్రోలింగ్ మాత్రమేనని, పాటకు మంచి స్పందన వస్తోందని పేర్కొంటున్నారు. 'ది ప్యారడైజ్' సినిమాపై ఇప్పటికే భారీ అంచనాలు ఉన్నాయి. దర్శకుడు శ్రీకాంత్ ఓదెల గత చిత్రంతో మంచి గుర్తింపు తెచ్చుకోవడంతో ఈ ప్రాజెక్ట్‌పై ఇండస్ట్రీలోనూ ఆసక్తి నెలకొంది. నాని కూడా ఇటీవల భిన్నమైన కథలను ఎంచుకుంటూ తన కెరీర్‌లో కొత్త దిశగా అడుగులు వేస్తున్నారు. టాలీవుడ్ నుంచి మంచి కంటెంట్ వస్తే దానిని ప్రోత్సహించాలే గానీ, అవసరం లేకుండా ట్రోల్ చేయడం సమంజసం కాదని అభిమానులు అభిప్రాయపడుతున్నారు. ప్రస్తుతం ఈ సాంగ్ యూట్యూబ్‌లో మంచి వ్యూస్ సాధిస్తూ ట్రెండింగ్‌లో కొనసాగుతోంది. మొత్తానికి, 'ఆయా షేర్' పాటకు ఒకవైపు ప్రశంసలు, మరోవైపు ట్రోల్స్ రావడం సినిమాపై ఉన్న ఆసక్తిని మరింత పెంచుతోంది. ఇక ఈ చిత్రంలోని తదుపరి అప్డేట్స్ ఎలా ఉంటాయో చూడాలి. మూవీని ఆగస్ట్ 21న ప్రేక్షకుల ముందుకు తీసుకురానున్నారు. ఈ చిత్రం భారీ హిట్ కొడుతుందని ఫ్యాన్స్ భావిస్తున్నారు.

## ఇంద్రగంటి టిపికల్ లవ్‌స్టోరీలో?



హీరో శ్రీకాంత్ తనయుడు రోషన్ ఇటీవలే 'చాంపియన్' సినిమాతో ప్రేక్షకులను పలకరించాడు. అభినయపరంగా ఆ సినిమాలో రోషన్‌కి మంచి మార్కులే పడ్డాయి. లుక్స్ పరంగా కూడా అందరికీ నచ్చాడు. అందుకే రోషన్‌కి అవకాశాలు క్యూ కడుతున్నాయి. ప్రస్తుతం తను శైలేష్ కొలను దర్శకత్వంలో 'ఏమో ఏమో ఇది' అనే సినిమా చేస్తున్నాడు. రొమాంటిక్ ప్రేమకథగా రూపొందుతున్న ఈ చిత్రంపై ఇటీవల విడుదల చేసిన గ్లింప్స్ అంచనాలు పెంచింది. ప్రస్తుతం ఈ సినిమా సెట్స్‌పై ఉంది. ఇదిలావుంటే.. ఈ లోపుగా మరో సినిమాకు కూడా రోషన్ సంతకం చేసినట్టు తెలిసింది. ఇంద్రగంటి మోహనకృష్ణ దర్శకత్వంలో అశోక్‌వర్ధన్ ముప్పా ఈ చిత్రాన్ని నిర్మించనున్నట్టు సమాచారం. ఇది ఇంద్రగంటి శైలిలో సాగే టిపికల్ లవ్‌స్టోరీ అని వినికిడి. ఈ సినిమాకు సంబంధించిన అధికారిక ప్రకటన త్వరలోనే రానుంది.

## ఏంటీ వెంకటేశ్ దృశ్యం 3 చేయడం లేదా..?







మలయాళం నుంచి విడుదలై దక్షిణాది భాషల్లో సూపర్ క్రేజ్ సంపాదించిన ఫ్రాంచైజీ చిత్రం దృశ్యం.క్రైం థ్రిల్లర్ జోనర్‌లో వచ్చిన ఈ చిత్రానికి జీతూ జోసెఫ్ దర్శకత్వం వహించాడు. సస్పెన్స్, థ్రిల్లింగ్ అంశాలతో ప్రేక్షకులను కట్టిపడేసే ఈ ఫ్రాంచైజీలోమరోసారి దృశ్యం 3 (Drishyam 3) రాబోతుందని తెలిసిందే. మలయాళంలో మోహన్ లాల్ , మీనా కాంబోలో వస్తోన్న దృశ్యం3 విడుదలపై మేకర్స్ క్లారిటీ కూడా ఇచ్చేశారు. ముందుగా వచ్చిన వార్తల ప్రకారం ఈ చిత్రాన్ని ఏప్రిల్ 2 విడుదల చేస్తున్నట్టు ప్రకటించారు.

దశ్యం ఫ్రాంచైజీలో వచ్చిన రెండు పార్టులు ఇప్పటికే బ్లాక్ బస్టర్ హిట్స్‌గా నిలిచాయి. ఫస్ట్ పార్ట్ థియేటర్‌లో విడుదలవగా.. రెండో పార్టు ఓటీటీలో విడుదలైంది. రెండు పార్టులను తెరకెక్కించిన ఆశీర్వాద్ సినిమాస్ దశ్యం 3ని కూడా తెరకెక్కిస్తోంది. కాగా హిందీలో అజయ్ దేవ్‌గన్, శ్రియా కాంబోలో దృశ్యం 3 కూడా తెరకెక్కుతుండగా.. ఈ మూవీని 2026 అక్టోబర్ 2న రిలీజ్ చేస్తున్నట్టు ప్రకటించారు మేకర్స్. అంటే ఒరిజినల్ (మలయాళం) వెర్సన్ రిలీజైన 6 నెలల తర్వాత హిందీలో రాబోతుందన్నమాట.

ఇక తెలుగులో వెంకటేశ్, మీనా కాంబోలో దృశ్యం 3 పెండింగ్‌లో ఉన్న విషయం తెలిసిందే. వెంకీ ఈ మూవీ షూట్‌లో ఎప్పుడు పాల్గొంటాడు.. కొత్త అప్‌డేట్ ఏంటీ అని ఎదురుచూస్తున్న మూవీ లవర్స్‌కు నిరాశ కలిగించే వార్త ఒకటి నెట్టింట చక్కర్లు కొడుతోంది. వెంకీ దృశ్యం 3 నుంచి తప్పుకుంటున్నాడట. ప్రస్తుతానికి రీమేక్‌ల కంటే ఎక్కువగా స్ట్రెయిట్ తెలుగు సినిమాలు చేసేందుకే ఆసక్తి చూపిస్తున్న వెంకీ ప్రస్తుతం త్రివిక్రమ్ శ్రీనివాస్‌తో ఆదర్శ కుటుంబం AK47 మూవీ చేస్తుండగా.. మరోవైపు అనిల్ రావిపూడితో మరో సినిమాను లైన్‌లో పెట్టాడు.

ప్రస్తుతమున్న మార్కెట్ డిమాండ్ దృష్ట్యా వెంకీకి దృశ్యం 3 కోసం రెమ్యునరేషన్ విషయంలో మేకర్స్‌కు ఇబ్బందులు వచ్చే చాన్స్ ఉందని పుకార్లు రౌండప్ చేస్తున్నాయి. ఈ క్రమంలో ఒకవేళ దృశ్యం 3 తెలుగు వెర్షన్ కోసం కొత్త లీడ్ యాక్టర్లను తీసుకుంటే జనాలు ఎలా రిసీవ్ చేసుకుంటారనేది చెప్పడం కష్టమే. మరి దీనిపై వెంకీ అధికారికంగా ఏదైనా ప్రకటన చేస్తాడేమో చూడాలి.

## అదే నా డ్రీమ్ ప్రాజెక్ట్!



లాయర్ కావాలనుకొని నటిగా మారానని, తెలుగు సినిమాలకే తన తొలి ప్రాధాన్యం అని చెప్పింది కథానాయిక నయన్ సారిక. గం గం గణేశా, ఆయ్, క వంటి సినిమాలతో తెలుగు ప్రేక్షకులకు చేరువైంది మరాఠీ భామ. ఆమె శ్రీవిష్ణు సరసన నటించిన తాజా చిత్రం 'విష్ణు విన్యాసం'. యదునాథ్ మారుతీ రావు దర్శకత్వంలో సుమంత్ నాయుడు జి నిర్మించిన ఈ సినిమా.. ఈ నెల 27న ప్రేక్షకుల ముందుకురానుంది. ఈ సందర్భంగా మంగళవారం నయన్ సారిక విలేకరులతో సినిమా విశేషాల్ని పంచుకుంది. ఈ సినిమాలో తన పాత్ర పేరు మనీషా అని, కాలేజీ లెక్చరర్‌గా కనిపిస్తానని చెప్పింది.

ఇద్దరు లెక్చరర్స్ నడుమ ప్రేమకథగా, వినోదంతో పాటు భావోద్వేగాలతో ఆకట్టుకునే కథాంశమిదని ఆమె తెలిపింది. 'మనీషా పాత్ర భిన్న పార్శ్వాల్లో సాగుతుంది. ఓరకంగా హీరోపై డామినేటింగ్‌గా అనిపిస్తుంది. ఫస్టాఫ్‌లో నా క్యారెక్టర్ అబ్బాయిలకు కాస్త చిరాకుగా అనిపిస్తుంది. అందుక్కారణం ఏమిటో ద్వితీయార్ధంలో తెలుస్తుంది. అప్పటి నుంచి మనీషాను అందరూ ఇష్టపడతారు' అని నయన్ సారిక చెప్పింది. ప్రేక్షకుల్ని నవ్వించడం చాలా కష్టమని, ఈ విషయంలో శ్రీవిష్ణు చాలా టాలెంటెడ్ అని, ఆయన కామెడీ టైమింగ్ నేచురల్‌గా ఉంటుందని ప్రశంసించింది. ఇటీవల ఫిల్మ్‌ఫేర్ అవార్డు అందుకోవడంతో తన కల నెరవేరిన అనుభూతి కలిగిందని, రాజమౌళి దర్శకత్వంలో పని చేయాలన్నది తన డ్రీం అని నయన్ సారిక తెలిపింది.

Printed and Published, Editor & Owned by **MOTHE RAGHU THIRUPATHI REDDY**, Printed at Hamara Warangal Printers and Graphics, # 25-8-182, Babuji Nagar, Kazipet, Warangal, Telangana - 506003. Published at # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500 039. **Cell: 9391 544 889. PRGI No: TGTEL/25/A0314.** email: **jayabherinews@gmail.com, www.jayabheridaily.com**